# మనకు కమ్యూనికేషన్ ఎందుకు ముఖ్యమైనది?

avaz

కమ్యూనికేషన్ అనేది నిజానికి సమాజంలోని వ్యక్తులకు ఒక ప్రాథమిక హక్కు మరియు ప్రాథమిక మానవ అవసరం

తమను తాము వ్యక్తీకరించుకోవడానికి "ఈ రోజు నేను చాలా ఆనందంగా ఉన్నాను"

తమ ఉద్దేశ్యాన్ని తెలియజేయడానికి "నాకు భోజనం నచ్చలేదు"

దైనందిక కార్యకలాపాలను చేపట్టేందుకు "నేను బయటకు వెళ్ళాలి అనుకుంటున్నాను"

రోజువారీ నిర్ణయాలు తీసుకునేందుకు "నేను రేపు బడికి వెళ్లాలా?"

సామాజిక పరిచయాల అభివృద్ధికి "మనం ఎప్పుడైనా సినిమాకి వెళ్దామా?"

సహాయం కోరేందుకు "నాకు తల నొప్పిగా ఉంది"

ఏవైనా సంఘటనలను వివరించేందుకు "ఈ రోజు నేను మా స్నేహితులతో కలిసి పార్కుకి వెళ్ళాను"

అవసరాలను తీర్చుకునే క్రమంలో "నాకు కొంచం నీళ్లు అందిస్తావా"

Nayi Disha
inform · connect · empower

## సంభాషణకు మద్దతునిచ్చే ప్రత్యామ్నాయ సాధనాలు మరియు పద్ధతులు (ఏ.ఏ.సి.) అంటే ఏమిటి?


ఏ.ఏ.సి. అంటే మౌఖిక బలహీనత ఉన్న వ్యక్తులు తమను తాము వ్యక్తపరచుకోడానికి తమ పరిసరాలలో ఉన్న వారితో సంభాషించడానికి ఉపయోగించే ప్రత్యామ్నాయ సాధనం.



పిల్లల దైనందిన జీవితంలో సాధారణంగా ఎదురయ్యే పదాలు, భాష వంటివి మెరుగుపరచడానికి ఏ.ఏ.సి. ప్రభావవంతంగా పనిచేస్తుంది కాబట్టి ఏ.ఏ.సి. ని పిల్లవాడికి స్వరంగా చెప్పవచ్చు.

Nayi Disha
inform · connect · empower

# సంభాషణకు మద్దతునిచ్చే ప్రత్యామ్నాయ సాధనాలు మరియు పద్ధతులు (ఏ.ఏ.సి.) ఏ విధంగా సహాయపడతాయి?



**ఏ.ఏ.సి. సహాయంతో పిల్లలు చేయగలిగినవి:**

- స్వతంత్ర సంభాషణ కర్త గా కావడానికి
- భాష మరియు వాక్య నిర్మాణానికి
- సామాజిక పరిచయాల నిర్మాణానికి

**ఏ.ఏ.సి. మౌఖిక సంభాషణలో సవాళ్ళను ఎదుర్కొంటున్న వ్యక్తుల జీవన నాణ్యతను గణనీయంగా మెరుగుపరుస్తుంది**

సంభాషించడానికి ఉన్న మౌఖిక బలహీనతల కారణంగా వచ్చే నిరాశను తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

ఏ.ఏ.సి. ఉపయోగించిన వ్యక్తిలో ప్రవర్తన మెరుగుపడుంది.(తమను వ్యక్తపరచుకోలేని కారణంగా వ్యక్తి కుంగుబాటుకు గురవుతాడు)

ఏ.ఏ.సి. వినియోగిస్తున్న వారిలో స్వంతంత్రంగా ఉండగలిగే సామర్థ్యం పెరుగుతుంది.

ఆత్మ విశ్వాసం పెరుగుతుంది

గౌరవప్రదమైన జీవనాన్ని గడపగలిగేవిధంగా ప్రోత్సాహం లభిస్తుంది.

# ఏ.ఏ.సి. ఎవరికి ప్రయోజనకారిగా ఉంటుంది?

మౌఖిక బలహీనతల కారణంగా సంభాషించలేని వారికి తమను వ్యక్తపరచుకునేందుకు ఏ.ఏ.సి ఉపయోగపడుతుంది.


ఏ.ఏ.సి. ద్వారా మద్దతు ఇవ్వబడే సాధారణ అభివృద్ధి జాప్యాలు-



- ❑ మౌఖిక సంభాషణలో సవాళ్లు ఎదుర్కొనే ఆటిజం వ్యక్తులు
- ❑ సెలెబ్రెల్ పాల్సీ (సి.పి)
- ❑ పక్షవాతానికి (స్ట్రోక్) గురైన వ్యక్తులు
- ❑ మేధో పరమైన సవాళ్లు ఎదుర్కొనే వ్యక్తులు
- ❑ అభివృద్ధి జాప్యాల కారణంగా సంభాషించలేని వ్యక్తులు

## ఏ.ఏ.సి అంచనాలు

*అంచనా కోసం స్పీచ్ థెరపిస్ట్‌ను సంప్రదించడం చాలా ముఖ్యం.వ్యక్తి యొక్క వైద్య చరిత్రను పరిగణనలోకి తీసుకుంటూ అనేక కీలక రంగాలలో వారి కమ్యూనికేషన్ సామర్థ్యాలను అంచనా వేయాలి*




**పిల్లలు లేదా యువకుల సామర్థ్యాలను అర్థం చేసుకునేందుకు అంచనా ను చేపడతారు. పరిగణలోకి తీసుకునే అంశాలలో-**

I. వినికిడి సవాళ్లు
II. దృష్టి పరమైన సవాళ్లు
III. కండరాల కదలికల సామర్థ్యం
IV. వివిధ స్థాయిలలో భాష మరియు సంభాషణల అవగహన
V. సామజిక సంభాషణ స్థాయిలు
VI. మేధో పరమైన స్థాయిని అంచనా వేయడం
VII. [illegible]

## ఏ.ఏ.సి అంచనాలు

*అంచనా కోసం స్పీచ్ థెరపిస్ట్‌ను సంప్రదించడం చాలా ముఖ్యం.వ్యక్తి యొక్క వైద్య చరిత్రను పరిగణనలోకి తీసుకుంటూ అనేక కీలక రంగాలలో వారి కమ్యూనికేషన్ సామర్థ్యాలను అంచనా వేయాలి*



సంభాషణ పరంగా సవాళ్ళను ఎదుర్కొంటున్న పిల్లలు లేదా యువకులకు సరైన ప్రత్యామ్నాయ కమ్యూనికేషన్ (ఏ.ఏ.సి) సాధనాన్ని ఎంచుకునేటప్పుడు పిల్లల జీవన వాతావరణాన్ని అంచనా వేయడం చాలా ముఖ్యం. వాటిలో


I. పిల్లలతో కుటుంబ సభ్యుల ప్రమేయం

I. శారీరక సవాళ్లు ఎదుర్కొనే పిల్లల పునరావాస అవసరాలు

II. పిల్లల విద్యా మరియు వృత్తిపరమైన అవసరాలు

# ప్రత్యామ్నాయ (ఏ.ఏ.సి) సాధనాల వర్గీకరణ

సాంకేతికత పెరుగుతున్న కొద్దీ గత కొన్ని సంవత్సరాలుగా కంప్యూటర్ మరియు మొబైల్ అప్లికేషన్లతో నడిచే ఏ.ఏ.సి. పరికరాలు మరింత ప్రబలంగా మారాయి. సాధారణంగా ఏ.ఏ.సి. పరికరాలను ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ అని రెండు రకాలుగా వర్గీకరించారు.




| ఎయిడెడ్ ఏ.ఏ.సి. | అన్ ఎయిడెడ్ ఏ.ఏ.సి. |
| --- | --- |
| **బాహ్య సాధనాలు లేదా సహాయకాల అవసరం ఉంటుంది**<br>*ఉదా: వాయిస్ అవుట్ పుట్ పరికరాలు లేదా చిత్రాలు* | బాహ్య సాధనాలు లేదా సహాయకాల అవసరం ఉండదు |
| సాధారణ ఉదా:<br>సాంకేతికత లేనివి: పిక్చర్ ఎక్స్చేంజ్ కమ్యూనికేషన్ సిస్టం (PECS )<br>సాంకేతికత పరికరాలు: కంప్యూటర్ ఆధారిత సాధనాలు | సాధారణ ఉదాహరణలు<br>- సంకేతాల ద్వారా కమ్యూనికేషన్ జరపడం |

# తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎటువంటి కమ్యూనికేషన్ పరికరానికైనా విజయం సాధించేందుకు సహాయపడుతుంది

ప్రత్యామ్నాయ సాధనాలు పిల్లలు తన పరిసరాలతో పరస్పరం కమ్యూనికేషన్ జరుపుకోవడంలో సహాయపడగలిగినా, పరికరం విజయవంతమవడాన్ని నిర్ధారించేది నిరంతర సంభాషణ ద్వారా కలిగే ప్రేరణ మాత్రమే.



తల్లిదండ్రుల భాగస్వామ్యం వలన ఎటువంటి ఏ.ఏ.సి. పరికరాన్ని అయినా పిల్లల అవసరాలకు అనుగుణంగా అనుకూలీకరించడం సాధ్యమవుతుంది

పిల్లలు పరికరాన్ని మెరుగుగా ఉపయోగించేందుకు తల్లిదండ్రులు అవసరమైన మార్పులు చేయగలిగే ఏ.ఏ.సి. పరికరాన్ని ఉపయోగించాలి.

ఉదాహరణకి, పిల్లలకు ఇష్టమైన భోజనం లేదా స్నాక్ జోడించడం వలన వారు పరికరంతో బాగా అనుసంధానమై సమర్ధవంతంగా కమ్యూనికేట్ చేయగలుగుతారు

సంభాషణకు మద్దతునిచ్చే ప్రత్యామ్నాయ సాధనాలు (ఏ.ఏ.సి.) అనేవి విద్యార్థి తన పరిసరాలతో పరస్పర చర్య కలిగించే సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిన పరికరాల వ్యవస్థ. కొన్ని సూచనలు కింద ఇవ్వబడ్డాయి

1

## నిదానంగ మొదలుపెట్టాలి

విద్యార్థులు సాధారణంగా ఒక క్లిష్టమైన కమ్యూనికేషన్ పరికరాన్ని వెంటనే ఉపయోగించడం ప్రారంభించరు.

మొదట సాధారణంగా ఒక స్థిరమైన ముఖ్య పదాల సముదాయంతో ప్రారంభించి, తరువాత పదాలను మరియు వాక్య నిర్మాణాన్ని నెమ్మదిగా పెంచుతారు అని గమనించాలి.



# తరగతి గది లో ఏ.ఏ.సి. ని సమర్థవంతంగా ఎలా ఉపయోగించవచ్చు?

avaz


సంభాషణకు మద్దతునిచ్చే ప్రత్యామ్నాయ సాధనాలు (ఏ.ఏ.సి.) అనేవి విద్యార్థి తన పరిసరాలతో పరస్పర చర్య కలిగించే సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిన పరికరాల వ్యవస్థ. కొన్ని సూచనలు కింద ఇవ్వబడ్డాయి

2

## ప్రతి చిన్న కమ్యూనికేషన్ ను విలువైనదిగా గుర్తించాలి

ఏ.ఏ.సి. ను విజయవంతంగా ఉపయోగించడానికిగల మొదటి మెట్టు ఆ పరికరాన్ని ఉపయోగించడం వల్ల ఫలితం వస్తుందని విద్యార్థి అర్థం చేసుకోవడం.

వాళ్లు పరికరాన్ని ఉపయోగించినప్పుడు అది ఆడుకోవడం కోసమే అయినా కానీ దాన్ని ఉపయోగించిన ప్రతి సందర్భంలో ప్రశంసతో స్పందించాలి.




*సంభాషణకు మద్దతునిచ్చే ప్రత్యామ్నాయ సాధనాలు (ఏ.ఏ.సి.) అనేవి విద్యార్థి తన పరిసరాలతో పరస్పర చర్య కలిగించే సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిన పరికరాల వ్యవస్థ. కొన్ని సూచనలు కింద ఇవ్వబడ్డాయి*

3

## మోడలింగ్ మరియు పునరావృతం చేయడం

సాధారణంగా అభివృద్ధి చెందుతున్న పిల్లవాడు ఒక భాషా నిర్మాణాన్ని గ్రహించడానికి సుమారు 2,000 నుండి 10,000 సార్లు పరిశీలించాల్సి వస్తుంది అనే విషయాన్ని పరిశోధన సూచిస్తోంది. అదే విధంగా ఏ.ఏ.సి. ఉపయోగిస్తున్న విద్యార్థుల నుండీ మనం ఆశించాలి.

కమ్యూనికేషన్ విధానాలను (ఉదాహరణకు: కోరికను తెలపడం, పలకరించటం, స్పందించడం) పదే పదే మోడల్ చేయాలి. సాధ్యమైనప్పుడు మరొక ప్రత్యామ్నాయ పరికరంతో కానీ అదే విధమైన పరికరాన్ని ఉపయోగించాలి.




# తరగతి గది లో ఏ.ఏ.సి. ని సమర్థవంతంగా ఎలా ఉపయోగించవచ్చు?

avaz

*సంభాషణకు మద్దతునిచ్చే ప్రత్యామ్నాయ సాధనాలు (ఏ.ఏ.సి.) అనేవి విద్యార్థి తన పరిసరాలతో పరస్పర చర్య కలిగించే సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిన పరికరాల వ్యవస్థ. కొన్ని సూచనలు కింద ఇవ్వబడ్డాయి*

4

**ప్రతి సందర్భంలోనూ పరికరాలను స్థిరంగా ఉపయోగించాలి.**



సాధ్యమయినంతమేరకు విద్యార్థి ఎక్కడికి వెళ్ళినా తమకు తమ పరికరాన్ని వినియోగించుకునే విధంగా చూసుకోవాలి.

పరిమితమైన వాతావరణ పరిస్థితులలో పరికరంలో ఉన్న సమాచారాన్ని ప్రతిబింబించే ముద్రితమైన లేదా ల్యామినేట్ చేసిన ప్రతిని సిద్ధంగా ఉంచుకోవాలి.

విద్యార్థి ఎక్కడికి వెళ్ళినా ప్రత్యామ్నాయ పరికరాన్ని తమ అందుబాటులో ఉంచడం చాలా ముఖ్యం.

# తరగతి గది లో ఏ.ఏ.సి. ని సమర్థవంతంగా ఎలా ఉపయోగించవచ్చు?

సంభాషణకు మద్దతునిచ్చే ప్రత్యామ్నాయ సాధనాలు (ఏ.ఏ.సి.) అనేవి విద్యార్థి తన పరిసరాలతో పరస్పర చర్య కలిగించే సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిన పరికరాల వ్యవస్థ. కొన్ని సూచనలు కింద ఇవ్వబడ్డాయి

5

## ప్రతి పరికరం పిల్లల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడి ఉంటుంది




ఏ.ఏ.సి. పరికరాన్ని వియోగించే ప్రతి విద్యార్థి వ్యక్తిగతంగా తమ "సొంతం" అనే దృక్పథంతో ఉండాలి.

అంటే, ఇది కేవలం తమ కమ్యూనికేషన్ కు మాత్రమే ఉపయోగించాలి కానీ ఇతర విద్యార్థులతో కానీ కుటుంబ సభ్యులతో కానీ పంచుకోకూడదు.

ఏ కారణంతో అయినా పరికరాన్ని తీసివేయడం అంటే ఆ విద్యార్థి తన గొంతును తీసివేయడమే అవుతుంది. ఇది ప్రత్యేకంగా వారికోసమే రూపొందించబడింది.

ఈ పరికరాన్ని కళ్లద్దాలు లాంటి ఒక సహాయ పరికరంలా ఊహించండి – మరొకరికి సంబంధించిన కళ్లద్దాలు మీరు వాడగలరా?

సంభాషణకు మద్దతునిచ్చే ప్రత్యామ్నాయ సాధనాలు (ఏ.ఏ.సి.) అనేవి విద్యార్థి తన పరిసరాలతో పరస్పర చర్య కలిగించే సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిన పరికరాల వ్యవస్థ. కొన్ని సూచనలు కింద ఇవ్వబడ్డాయి


6

## సానుకూల సామజిక సంబంధాలపై దృష్టి పెట్టాలి

విద్యార్థులు తమ పరికరాలను ఉపయోగించి తోటి విద్యార్థులతో పరస్పరం సంభాషణ జరిపే పరిస్థితులను కల్పించాలి.

ఈ పరస్పర చర్యలు సాదా రోజువారీ సంభాషణలతో ప్రారంభించవచ్చు.

ఇది విద్యార్థికి తన పరికర వినియోగాన్ని తరగతి గదికి బయట ఉన్న సందర్భాల్లో కూడా వర్తింపజేయడంలో సహాయపడుతుంది.




*సంభాషణకు మద్దతునిచ్చే ప్రత్యామ్నాయ సాధనాలు (ఏ.ఏ.సి.) అనేవి విద్యార్థి తన పరిసరాలతో పరస్పర చర్య కలిగించే సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిన పరికరాల వ్యవస్థ. కొన్ని సూచనలు కింద ఇవ్వబడ్డాయి*

7

## ఒక విద్యార్థి పలు రకాల పరికరాలను ఉపయోగించి పలు విధాలుగా కమ్యూనికేట్ చేయవచ్చు.

ఒక ఏ.ఏ.సి. పరికరం అనేది పిల్లలు తమ సందేశాలను తెలియజేయడానికి ఉపయోగించే మార్గాలలో ఒకటి మాత్రమే కావచ్చు. ఇతర మార్గాలలో చిత్ర చిహ్నాలు, సంకేత భాష, మాటల రూపంలో వ్యక్తీకరణ, హావభావాలు, శరీర భాష, ముఖ భావాలు మరియు మరెన్నో కావచ్చు.



ఉదాహరణకి, ఒక విద్యార్థి ఒక నిర్దిష్ట సమయంలో ఒక ప్రత్యేకమైన స్నాక్ కావాలనుకుంటున్నట్లు హావభావాల ద్వారా సూచిస్తే, ఉపాధ్యాయుడు ఆ అభ్యర్థనను ఏ.ఏ.సి. పరికరం ద్వారా లేదా చేతి గడియారం వంటి ఇతర మార్గాల్లో ఎలా చెప్పాలో చూపించవచ్చు. విద్యార్థులు మొదటిసారిగా ఏ.ఏ.సి. పరికరాన్ని ఉపయోగించడం నేర్చుకుంటున్నప్పుడు దానిని తప్పనిసరిగా వాడాలని బలవంతం చేయకూడదు. అంటే ప్రతికూల భావన కలగకుండా చూసుకోవాలి.

# Credits

సమాచార మూలం

http://www.discoveraac.org

సమాచార రూపకల్పన

http://www.nayi-disha.org

# References


- http://www.discoveraac.org/practicing-aac/parents-are-the-best-people-to-help-kids-learn-communication-infographic/
- http://www.discoveraac.org/practicing-aac/customizing-how-tos/
- http://www.discoveraac.org/discover-aac/types-of-aac/
- http://www.discoveraac.org/planning-aac/aac-in-classroom/


avaz

Nayi Disha
inform · connect · empower